

న్యాయం గెలుస్తుంది అన్న మాట నిజమే...
కానీ, గెలిచేది అంతా న్యాయం కాదు...
- శ్రీరంగం శ్రీనివాసరావు

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 47 ఎడిటర్ : నరేష్ సాకే ఈ - వారసంచిక ( 20-0-2021 ) పేజీలు : 4

/ janaswaramNEWS / 9642067900


## జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారు

### - శ్రీ నాదెండ్ల మనోహర్



న్యూస్ ( జనస్వరం ) : ఎన్నికలకు ముందు ఏపీపీఎస్సీ ద్వారా 2లక్షల 30వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన వైసిపి- అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత మాట మార్చి మడమ తిప్పింది. జాబ్ క్యాలెండర్ కోసం పలు ముహూర్తాలు మార్చి.. ఈ రోజు క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారి ఆశలపై నీళ్లు చల్లారు. ప్రతియేటా జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ అని ఎన్నో తేదీలు మార్చారు. న్యూ ఇయర్ కి ఇవ్వలేదు.. తెలుగు సంవత్సరాదికీ ఇవ్వలేకపోయారు. చివరకు తూతూ మంత్రంగా క్యాలెండర్ఇచ్చి నిరుద్యోగులను నిరాశపరిచారు. లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని మేనిఫెస్టోలో చెప్పిన వైసిపీ.. చివరికి ఏపీపీఎస్సీ గ్రూప్ 1, గ్రూప్ 2ల్లో కేవలం 36 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని చూపించారు. హామీ లక్షల్లో ఇచ్చి భర్తీ మాత్రం నామమాత్రంగా చేస్తామనడం ద్వారా ప్రభుత్వానికి జాబ్ క్యాలెండర్ ప్రకటనలో ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదు అని అర్థమవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయదగ్గ ఉద్యోగాలు ప్రతి ఏటా భారీగా ఖాళీ అవుతున్నాయి. ఆ లెక్కలను ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతుంది? రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటి భర్తీకి సంబంధించి డీఎస్సీ గురించి ఎందుకు మాట్లాడటం లేదు. సర్కార్ కు ఉపాధ్యాయ పోస్టులు నింపే ఉద్దేశం లేనట్లు కనిపిస్తోంది. గ్రామ సచివాలయాల్లో ఉన్న ఖాళీల మాటేమిటి?

వైసీపీ ప్రభుత్వం ఈ రోజు చేసిన ప్రకటనలో 2.59 లక్షల గ్రామ వాలంటీర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని గొప్పలు చెప్పుకుంది. ఇదే వాలంటీర్లు తమకు జీతాలు పెంచాలని ఆందోళనకు సిద్ధమైతే మీవి ఉద్యోగాలు కావు స్వచ్ఛంద సేవ మాత్రమే అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రచారం కోసం మాత్రం వాళ్ళవి ఉద్యోగాలు అని చెబుతున్నారు. ఇందులో ఏది నిజం. వాలంటీర్లవి ఉద్యోగాలు అయితే జీతాలు పెంచండి. వాళ్లది స్వచ్ఛంద సేవ అనుకున్న పక్షంలో జాబ్ క్యాలెండర్లో చెప్పింది అబద్ధం అని ప్రకటన చేయండి. ఆర్టీసీలో 51 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం అని చెప్పడం హాస్యాస్పదం. ఆ సంస్థ ప్రభుత్వంలో విలీనం అయ్యేనాటికి ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా వైసిపి వాళ్ళు నియమించినట్లు చెప్పడం విచిత్రం. తప్పుడు ప్రకటన ద్వారా ఎవరిని వంచించాలని వైసీపీ ప్రభుత్వం చూస్తుంది. శాఖల వారీగా భర్తీ చేస్తున్నట్లు చెబుతున్నా పోస్టులు ఖాళీలు కూడా చాలా తక్కువ చేసి చూపించారు. ఉదాహరణకు రెవెన్యూ శాఖలో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు తదితర పోస్టులు అనేకం ఖాళీ ఉన్నాయి. అసలు వాటి ప్రస్తావన లేకుండానే జాబ్ క్యాలెండర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంలో శాఖల వారీగా ఉన్న ఖాళీలను పారదర్శకంగా గుర్తించి వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారో చెప్పాలి అని నాదెండ్ల మనోహర్ గారు డిమాండ్ చేశారు.

## పూర్వపు దళితుల ఇళ్ల పట్టాలలో కొత్తగా పేదలందరికి ఇళ్లా? : శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు



కడప ( జనస్వరం ) : కడప జిల్లా, బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డిపల్లె గ్రామంలో దళితులకు అప్పట్లో 1987లో అప్పటి గవర్నమెంట్ 1463 సర్వే నెంబర్లో 63 కుటుంబాలకు 5 ఏకరాల 5 సెంట్లు భూమిని ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసి అక్కలరెడ్డిపల్లె మాదిగలకు ఇవ్వడం జరిగింది. జగనన్న ఇళ్ల కాలనీల పేరుతో (SC) మాదిగలకు కేటాయించిన భూమిలో ఇప్పుడు స్థానిక గ్రామ ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చెయ్యడం జరిగింది. మా భూమిలో పట్టాలు ఇచ్చారని అక్కలరెడ్డిపల్లె గ్రామంలోని (SC) మాదిగలు 23 రోజులుగా దీక్ష చేస్తున్నారు. ఈ దీక్షకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య నారాయణ గారు మద్దతు గా పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతోందన్నారు. వైసీపి ప్రభుత్వ చేష్టల వల్ల హైకోర్ట్ తో పలుమార్లు మొట్టి కాయలు తిన్నా ప్రభుత్వములో ఎలాంటి చలనము లేదు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న వైసీపి ప్రభుత్వం : కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్




అనంతపురం ( జనస్వరం ) : ఎన్నికలకు ముందు ఎన్నికల మేనిఫెస్టోలో మన ముఖ్యమంత్రి గారు రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి 1వ తారీఖున ఏ ఏ ఉద్యోగాలకు ఎప్పుడు నోటిఫికేషన్ ఇస్తామె జాబ్ కార్డు ద్వారా తెలియజేస్తామని చెప్పి, ఈ రోజు రెండు సంవత్సరాల తర్వాత ఏపీపీఎస్సీ ద్వారా కేవలం 36 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. ఉద్యోగాలు కేవలం 450 మాత్రమే భర్తీ చేస్తామని, చెప్పడం నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ళు చల్లడం ఏమాత్రం సమంజసం కాదని చెప్పి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు. ఇంతవరకూ ఆరు లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని ఉత్త ప్రకటనలు చేశారు. అవన్నీ వాస్తవాలు కాదు కేవలం నిరుద్యోగ యువతను మోసం చేయడమే. మీరు నియమించిన వాలంటీర్లు జీతం పెంచమని అడిగితే మీరు కేవలం స్వచ్ఛంద సేవకులు మాత్రమే ఉద్యోగస్తులు కాదు అని చెప్పి చెప్పడం జరిగింది. మీరు రాక ముందు నుంచి ఆర్టీసీ ఉంది, ఆర్టీసీ ఉద్యోగులను కూడా మీరు వచ్చిన తర్వాత నియమించినట్లు మీరు చెప్పుకుంటున్నారు. అలాగే ఇంతవరకు డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయలేదు, దాని గురించి ఉలుకు లేదు పలుకు లేదు. ఇదంతా చూస్తుంటే మీరు మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లే ఉందన్నారు.

## ఇసుక కొరత తీర్చాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టాలని అధికారులకు వినతిపత్రం అందించిన ఉరవకొండ జనసేన నాయకులు



అనంతపురం ( జనస్వరం ) : ఉరవకొండ నియోజకవర్గంలో ఇసుక కొరత తీవ్రంగా ఉందని, బ్లాక్ మార్కెట్ విచ్చలవిడిగా జరుగుతోందని జనసేన నాయకులు చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో తహశీల్దార్ గారికి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాసయోజన జగనన్న కాలనీ పేరిట చాలామంది నిరుపేదలకు ఇళ్లపట్టాలు మంజూరు అయినాయి. ఇప్పటికే చాలామంది ఆ స్థలాలలో ఇంటి నిర్మాణ పనులు మొదలుపెట్టారు. కానీ ఇసుక కొరత కారణంగా ఇంటి నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయినాయి. ఇసుక రీచ్ లలో ఇసుక లభించుటలేదు, కానీ బ్లాక్ మార్కెట్లలో విచ్చలవిడిగా క్రయవిక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతున్నాయి. ( మిగతా 3 లో )

## పలమనేరులో పాత్రికేయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసేన నాయకులు



చిత్తూరు ( జనస్వరం ) : కరోనా పట్ల ప్రజలను జాగృతి పరిచింది పాత్రికేయులేనని పలమనేరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పసుపులేటి దిలీప్ కొనియాడారు. స్థానిక పంచాయితీరాజ్ కార్యాలయం వద్ద ఆయన జనసైనికులతో కలిసి పాత్రికేయులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాపై వారులో పాత్రికేయుల పాత్ర చాలా వుందన్నారు. అటువంటి వారిని జనసేన పార్టీ తరఫున గౌరవించడం అభినందనీయమన్నారు. పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ చెంగారెడ్డి, జన సైనికులు భరత్, సూర్యనారాయణ, అభిరామ్, రమేష్‌రాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కొరత తీర్చాలని అధికారులకు వినతి

( మొదటి పేజీ తరువాయి )

ఇసుక రీచ్ లలో ఇసుక లభించుటలేదు, కానీ బ్లాక్ మార్కెట్లలో విచ్చలవిడిగా క్రయవిక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతున్నాయి. దయచేసి మీరు ఈ అంశంపై దృష్టిసారించి బ్లాక్ మార్కెట్ దందాని నిలువరించి అధికారికంగా ఇసుక లభించే విధంగా పేదవారి సొంత ఇంటి కలను సాకారం చేయుటలో తగు తోడ్పాటును అందించాలని ఉరవకొండ జనసేన పార్టీ తరపున ఈ వినతి పత్రమును అందచేయుచున్నాము అని అన్నారు. ఇసుక రేటు పెరిగి సామాన్యులకు అధిక భారం అవుతుంది. దీని వలన గ్రామాలలో గృహ నిర్మాణం ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీలు ఇసుక మీద ఆధారపడి అనేక మంది కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి గారు పెంచిన ఇసుక చార్జీలు తక్షణమే తగ్గించాలి అని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అవినీతి కార్యక్రమాలను ఎత్తి చూపుతున్న పోతిన వెంకట మహేష్



కృష్ణా ( జనస్వరం ) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ ధర్మాదాయ మంత్రి వెల్లంపల్లి గారికి కమర్షియల్ కాంప్లెక్స్ ల పిచ్చి పట్టింది. బడి- గుడి మహా నాయకుల విగ్రహాలు తొలగించి కాంప్లెక్స్ నిర్మించడం ఎంత వరకు సమంజసం? అని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోకుండా విద్యార్థులు తక్కువగా ఉన్నారనే సాకుతో వేరే పాఠశాలకు బదిలీ చేస్తూ మున్సిపల్ పాఠశాల ప్రాంగణాన్ని అభివృధ్ధి పేరుతో కబ్జా చేసి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి శాశ్వత ఆదాయ వనరుగా మార్చుకోవాలన్నా మంత్రి ఆలోచనను వారి రబ్బర్ స్టాంప్ మేయర్ గారి ద్వారా అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారని ఇది చాలా దుర్మార్గమన్నారు. ఆ ప్రాంతంలో చిరు వ్యాపారాలు మరియు బండ్ల మీద వ్యాపారం చేసుకునే వారి యొక్క పిల్లలకు ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ఆలోచన చేయకుండా సొంత ప్రయోజనాల కోసం ఇటువంటి కుట్రలు చేస్తున్నారని, ఈ పాఠశాల ప్రాంగణంలో ఉన్న కోదండరాముని ఆలయాన్ని , అదేవిధంగా మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు గార్ల విగ్రహాల్ని స్వార్థం కోసం తొలగించేందుకు కూడా సిద్ధమయ్యారన్నారు. గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని కూడా కమర్షియల్ కాంప్లెక్స్ గా నిర్మాణం చేయడం ఎవరి ప్రయోజనాల కోసం సమాధానం చెప్పాలని మహేష్ గారు డిమాండ్ చేశారు. కార్పొరేషన్ స్థలాలను అభివృద్ధి పేరుతో కమర్షియల్ కాంప్లెక్స్ లను శాశ్వత ఆదాయ వనరుగా మార్చు కోవాలి అనుకున్న మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ గారి ఆలోచన ప్రజలు గ్రహించాలని ఆయన సామాన్య ప్రజల కోసం కాకుండా కేవలం డబ్బు సంపాదన మీద దృష్టి పెట్టి నియోజకవర్గ అభివృద్ధి గాలికొదిలేశారని వారి నిజస్వరూపాన్ని ప్రజలు గ్రహించాలి అన్నారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన నాయకులు పాటంశెట్టి సూర్యచంద్ర గారి అధ్వర్యములో కరోనా కిట్లు పంపిణీ




తూర్పు గోదావరి ( జనస్వరం ) : శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న 83 గ్రామాలలో కరోనా బాధితులకు సేవలందిస్తున్న 720 మంది ఏఎన్ఎంలకు, ఆశ కార్యకర్తలకు, ప్రభుత్వ హాస్పటల్ లో సేవలందిస్తున్న వైద్య సిబ్బందికి పల్స్ఆక్సిమీటర్లు, థర్మల్ స్కానర్లు, ఫేస్ షీల్డ్, శానిటైజర్, సర్జికల్ గ్లోజులు, మాస్కులు, PPE కిట్లు, హెయిర్ క్యాప్ లు మా జనసైనికుల చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికులు అందరికీ అభినందనలు తెలిపారు.

## గ్రామంలో డ్రైనేజి ఏర్పాటు చేయాలని అధికారులకు వినతిపత్రం అందించిన పెద్దబలిజపల్లి జనసేన నాయకులు



కడప ( జనస్వరం ) : రాజంపేట నియోజకవర్గ పరిధిలోని TSుండుపల్లిమండలం పెద్దబలిజపల్లి గ్రామ ప్రజలు అవసరాల కోసం డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని గ్రామస్థుల తరపున జనసేనపార్టీ ద్వారా వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో జనసేన నాయకులు అందించారు. జనసేన నాయకులు రామ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తమ ఇళ్లల్లోంచి నుంచి అనవసర నీరు మరియు వర్షపు నీరు రైతుల పంట పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేసేందుకు గ్రామస్తుల కోసం మరొక డ్రైనేజీకాలువ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో చెత్త ఎక్కువ ఉండడం వల్ల మురికి నీరు ఎక్కువగా ఉండిపోయి చెత్త మరింత దుర్వాసన వస్తోంది. దగ్గరలోనే ప్రజల నివాసం ఉండటం వల్ల ఆ చెత్త దుర్వాసనను భరించలేకున్నారు. ప్రస్తుతం అనారోగ్య పరిస్థితులు కూడా తలెత్తుతున్నాయి. చిన్న పిల్లలకు కూడా జ్వరాలు, వాంతులు వచ్చి అనారోగ్యపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్థులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ మరియు ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి జనసేన పార్టీ డిమాండ్



కడప ( జనస్వరం ) : రాజంపేట నియోజకవర్గంలోని ప్రజలుకు ఏ ఆరోగ్య సమస్యలు వచ్చినా వైద్యం కోసం ఇతర ప్రాంతాలలోని తిరుపతి మరియు చెన్నై, హైదరాబాద్, వేలూరు ఆసుపత్రిలలో చూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి వైద్యం పేద మరియు మధ్యతరగతి ప్రజలకి ఖర్చుతో కూడుకున్న పని. వెనకబడిన రాజంపేట ప్రజల అభివృద్ధి కోసం మెడికల్ కాలేజీను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. మరియు కరోనాని ఎదుర్కోవాలి అంటే తక్షణమే ఆక్సిజన్ ప్లాంట్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి అని జనసేన పార్టీ ప్రజల తరపున సబ్ కలెక్టర్ చేతన్ గార్గ్ గారికి న్యాయ సమ్మతమైన వినతిపత్రం జనసేన నాయకులు చెంగారి శివ ప్రసాద్ గారి చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ నాయకులు కత్తి సుబ్బారాయుడు, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలను సన్మానించినా గుడివాడ జనసైనికులు



కృష్ణా ( జనస్వరం ) : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు సన్మానం చేసిన గుడివాడ పట్టణ జనసైనికులు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాతల దినోత్సవం సందర్భంగా DBSL టీమ్ మరియు జనసైనికులు రక్త దానం చేసిన పలువురు రక్త దాతలను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (Rk) మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని చిరంజీవి గారి చెప్పిన మాటలు స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో ఎంతోమందికి రక్తదానం చేసిన వారికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. అలాగే మన గుడివాడ పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా DBSLట్రస్ట్ వారు ఎంతోమందికి రక్తదానం చేసి ప్రాణాల్ని కాపాడి మానవత్వం చాటుకున్నారు. వారికి మా జనసేన తరపున వారిని సన్మానించడం మాకు చాలా ఆనందంగా ఉంది. యువత అంటే చాలామంది సినిమాలకి షికార్లకి ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తూ ఉంటారు. కానీ మన గుడివాడ పట్టణంలో యువత మానవత్వంతో సహాయ కార్యక్రమాలు చేస్తూ ముందుగా ఉంటున్నారు. వారందరికీ నా నమస్కారములు ఇలాగే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేసుకుంటూ గుడివాడ పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మనస్ఫూర్తిగా తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పాలకొండలో జనసైనికుల అధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



శ్రీకాకుళం ( జనస్వరం ) : పాలకొండలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవీంద్ర కుమార్ గారు మాట్లాడుతూ మా రక్త నిధికి రక్త దాతలు తీసుకువచ్చే విషయంలో మరియు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంలో జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు గారు ప్రథములని ఈ సందర్భంగా కొనియాడారు. సత్తిబాబు గారు మాట్లాడుతూ మా పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు వేసిన బాటలో మేము నడుస్తున్నాము. ఆయన ఆశాయ సాధనకు నావంతు కృషి గా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాం అని ప్రజలు కష్టం లో మేము తోడుగా ఉంటాం అని అలాగే మనం చేసే ఈ రక్త దానం వాళ్ళ మరో నలుగురికి ప్రాణ దాతలు గా ఉండొచ్చు అని చెప్పారు. తమ ఆసుపత్రిలో ఇప్పటి వరకు సుమారు ఓ 30 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సత్తిబాబు గారికి దుశ్శాలువతో సన్మానం చేయడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు గారు మాట్లాడుతూ పిలవగానే వచ్చి రక్తదానం చేసిన ప్రతి జన సైనికుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని చెప్పారు.

**మీ ఏరియాలో జనసేన తరుపున సమస్యలు, కార్యక్రమాలు ఏమైనా చేస్తే మా ఈ వాట్సప్ నెంబర్ కు పంపగలరు.**

**వాట్సప్ : 9642067900**

## APPSC ద్వారా గ్రూప్ -1, గ్రూప్ -2 లో భర్తీ చేసేది కేవలం 36 పోస్టులేనా? జనసేన బాడిశ మురళీకృష్ణ




కృష్ణా ( జనస్వరం ) : APPSC ద్వారా గ్రూప్ -1 గ్రూప్ -2 లో భర్తీ చేసేది కేవలం 36 పోస్టులేనా అని శాఖల వారీగా ఉన్న ఖాళీలను పారదర్శకంగా గుర్తించి వాటిపై శ్వేత పత్రం విడుదల చేయాలనీ జనసేన పార్టీ నియోజకవర్గ నేత బాడిశ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏ.పి. పి.ఎస్. సి ద్వారా రెండు లక్షల ముప్పై వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన వైసీపీ అధికారంలోకి రాగానే రెండేళ్ల తర్వాత మాట మార్చి మడమ తిప్పింది జాబ్ క్యాలెండరు కోసం పలు ముహూర్తాలు మార్చి ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారి ఆశలపై నీళ్లు చల్లారు ప్రతి యేటా జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ అని ఎన్నో తేదీలు మార్చారు చివరకు తూ.. తూ మంత్రం గా క్యాలెండర్ ఇచ్చి నిరుద్యోగులను నిరాశపరిచారు. లక్షల ఉద్యోగాలిస్తాం అని మేనిఫెస్టోలో చెప్పిన ప్రభుత్వం చివరికి ఏ.పి. పి. ఎస్. సి ద్వారా గ్రూప్ -1,గ్రూప్ -2 లో కేవలం 36 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి అని చూపించడం బాధాకరం అని అన్నారు. హామీ లక్షల్లో ఇచ్చి భర్తీ మాత్రం నామమాత్రంగా చేస్తామనడం ద్వారా ప్రభుత్వానికి జాబ్ క్యాలెండర్ ప్రకటనలో ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదు అని అర్ధమవుతుంది ఏ.పి.పి.ఎస్.సి ద్వారా భర్తీ చేయదగ్గ ఉద్యోగాలు ప్రతి యేటా భారీగా ఖాళీ అవుతున్నాయి ఆ లెక్కలను ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతుందని అన్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి వాటి భర్తికి సంబంధించి డి. ఎస్. సి గురించి ఎందుకు మాట్లాడటం లేదు అలాగే గ్రామ సచివాలయాల్లో ఉన్న ఖాళీలు పరిస్థితి ఏమిటి అని రాష్ట్ర ప్రభుత్వంలో శాఖల వారీగా ఉన్న ఖాళీలను పారదర్శకంగా గుర్తించి వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలి అని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జాతిరత్నం జగనన్న ఇచ్చేసిన ఉద్యోగాలు అంటూ ఎద్దేవా చేసిన జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల విప్లవం అంటూ ఇచ్చిన జాబ్ క్యాలెండర్, పత్రికా ప్రకటనల పై కేతంరెడ్డి తనదైన శైలిలో విమర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల విడుదలైన జాతిరత్నాలు అనే కామెడీ సినిమాలో హీరోని తన స్నేహితులు తమని పైకి తీసుకొచ్చేదానికి ఏమి చేసావురా అని అడిగితే 2008 వ సంవత్సరంలో జల్సా సినిమా విడుదల రోజున సినిమా హాళ్ళో 10 రూపాయల టికెట్లో ఉన్న మిమ్మల్ని బాల్కనీలోకి తీసుకొచ్చా కదరా, మిమ్మల్ని పైకి తీసుకొచ్చా కదరా అని డైలాగ్ చెప్తాడన్నారు. ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్ జాతిరత్నం జగనన్న పరిస్థితి కూడా ఈ జాతిరత్నాలు సినిమాలో చూపిన విధంగానే ఉందని ఎద్దేవా చేసారు. ఏమీ లేని వారికి వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి పైకి తెచ్చాము అని, వాటిని ప్రభుత్వ ఉద్యోగాలు అంటూ పత్రికల్లో ప్రకటనలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. పత్రికల్లో ప్రకటించిన ఆరు లక్షల పైచిలుకు ఉద్యోగాల్లో కేవలం పదకొండు వేల ఉద్యోగాలు మాత్రమే ఈ ప్రభుత్వ హయాంలో పీఆర్సీ కి అనుగుణంగా ఏర్పడినవి అని అన్నారు. ఒక లక్షా ఇరవై ఒక్క వేలు పైన ఉన్న సచివాలయ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పీఆర్సీ అమలైతేనే వారు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపబడుతారు తప్పించి అప్పటివరకు వారిని పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించలేమన్నారు. ప్రభుత్వం వారికి పీఆర్సీ అమలు చేసి స్కేల్ వర్తింపజేసే విధంగా అడుగులు వేయాలని డిమాండ్ చేసారు. ఇక ప్రభుత్వంలో విలీనం అయిన ఆర్టీసీ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం వారికి ఉద్యోగాలు ఇచ్చినట్టు ప్రకటనలో చూపడం హాస్యాస్పదమన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ లలో ఏళ్ళ తరపడి పనిచేస్తున్న వారిని ఆప్కాస్ అని ఒకటి సృష్టించి వారికేదో ఈ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చినట్టు చూపడం కూడా నిరుద్యోగులను మభ్య పెట్టే చర్య అని పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి గారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాల విషయంలో జాతిరత్నం వేషాలు మానాలని ఎద్దేవా చేసారు. తమ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అయితేనే నిరుద్యోగులకు కాని, కాంట్రాక్టు ఉద్యోగులకు కాని నిజమైన న్యాయం జరుగుతుందని, ఆ రోజులు ఎంతో దూరంలో లేవని కేతంరెడ్డి వినోద్ రెడ్డి పునరుద్ఘటించారు.

## భవన నిర్మాణ కార్మికుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించవా ? కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన రేఖగౌడ్



కర్నూలు ( జనస్వరం ) : ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి భవననిర్మాణ రంగానికి చెందిన కార్మికుల దినావస్థలు పెరిగి రోడ్డున పడుతున్నా, ప్రభుత్వంలో మాత్రం చలనం రావడం లేదని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక ఛైర్మెన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖగౌడ్ పేర్కొన్నారు. ఎమ్మిగనూరు జనసేనపార్టీ కార్యాలయంలో మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ భవననిర్మాణ కార్మికులకు ఇంఛార్జ్ రేఖగౌడ్ చేతులమీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కోలుకోలేని ఇసుక దెబ్బ వేసిందని గుర్తుచేశారు. దేశంలోనే రెండవ అతిపెద్ద నిర్మాణ రంగమైన కార్మికరంగంలో పనిచేసే కార్మికులు కరోనా దెబ్బకు, ఇసుక దెబ్బకు పనులులేక పస్తులు ఉండలేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంఛార్జ్ గానిగ బాషా, కరణం రవి, రవిప్రకాష్, షబ్బీర్, వినయ్ మరియు రాహుల్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో పాత్రికేయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసేన నాయకులు



చిత్తూరు ( జనస్వరం ) : కరోనా పట్ల ప్రజలను జాగృతి పరిచింది పాత్రికేయులేనని పలమనేరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పసుపులేటి దిలీప్ కొనియాడారు. స్థానిక పంచాయితీరాజ్ కార్యాలయం వద్ద ఆయన జనసైనికులతో కలిసి పాత్రికేయులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాపై వారులో పాత్రికేయుల పాత్ర చాలా వుందన్నారు. అటువంటి వారిని జనసేన పార్టీ తరఫున గౌరవించడం అభినందనీయమన్నారు. ఈ కరోనా విపత్కర సమయంలో పాత్రికేయులు తమ కుటుంబాన్ని సైతం వదిలి తమ వృత్తికి న్యాయం చేస్తూ పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మెన్ చెంగారెడ్డి, జన సైనికులు భరత్, సూర్యనారాయణ, అభిరామ్, రమేష్‌రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఇసుక ధరలను తగ్గించాలి అని డిమాండ్ చేసిన జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ మోహన రావు (గాంధీ)



కృష్ణా (జనస్వరం) : గడిచిన 2 సంవత్సరాలుగా ఇసుక టన్ను 375 రూపాయలు ఉండటం వలన ఒక ట్రాక్టర్ ఇసుక బ్లాక్ లో 4500 రూపాయలకు కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని జనసేన నాయకులు అక్కల రామ మోహన్ రావు గారు అన్నారు. ఇప్పుడు టన్ను 475 రూపాయలకు పెంచటమువలన ఇసుక రేటు పెరిగి సామాన్యులకు అధిక భారం అవుతుంది. దీని వలన గ్రామాలలో గృహ నిర్మాణం ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీలు ఇసుక మీద ఆధారపడి అనేక మంది కార్మికులు ఆర్థికంగా నష్టపోతారు. అలాగే నిర్మాణ రంగం అపార్ట్మెంట్ నిర్మాణం, కాంట్రాక్టు పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు జరగక ఇబ్బందులు పడవలసి వస్తుంది. సిఎం జగన్ మోహన్ రెడ్డి గారు పెంచిన ఇసుక చార్జీలు తక్షణమే తగ్గించాలి అని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.

## ప్రతి సచివాలయంలో ఆధార్ సేవలు అందించండి : నర్సీపట్నం జనసేన నాయకులు సూర్యచంద్ర



విశాఖపట్నం ( జనస్వరం ) : నియోజకవర్గంలోని ప్రతీ సచివాలయంలో ఆధార్ సేవలు అందేలా చూడాలని జనసేన పార్టీ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు తాలూకా ప్రతీ అప్లికేషన్ కూడా ఆధార్ అనుసంధానం చేయడంవలన సంక్షేమ పథకాలు అర్హులకు ఆధార్‌లో సవరణలకు బ్యాంక్ అకౌంట్ లింక్ చేయుటకు, ఫోన్ నెంబర్ లింక్ చేయుటకు తప్పనిసరిగాఆధార్ సేవలు కావాలి. నియోజకవర్గంలో ఉన్న గ్రామ వార్డు సచివాలయంలో ఆధార్ సేవలు అందే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. అంతేకాకుండా ఆధార్ కేంద్రాలు మండల కేంద్రంలో ఉండడం వలన గ్రామాలలో ఉన్న వయోవృద్ధులకు, బాలింతలకు, పిల్లలకు ఆధార్‌సేవలో మార్పులు చేర్పులు చేయాలన్నారు. ఈ కరోనా విపత్కర సమయంలో మండల కేంద్రాలకు వెళ్ళలేని పరిస్థితి ఉందన్నారు.

## ఆస్తి పన్ను, చెత్త పన్ను పెంపు ఆదేశాలను ఉపసంహరించుకోవాలి : గూడూరు నియోజకవర్గ జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్



చిత్తూరు ( జనస్వరం ) : ప్రజల పైన సేవా రుసుముల భారం మోపకుండా ఆస్తి పన్ను మరియు చెత్త పన్ను పెంపు ఆదేశాలను ఉపసంహరించుకోవాలని జనసేన నాయకులు గూడూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు పురపాలక కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ అసలే కరోనా కష్ట కాలంలో పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో చెత్త పైన సేవా రుసుముల వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మరో బాదుడు కార్యక్రమానికి పూనుకోవడం తగదన్నారు. ఇప్పటికే ఆస్తి పన్ను పెంపు పైన పేద, అణగారిన వర్గాలు మరియు మధ్యతరగతి ప్రజలు ఆందోళన పడుతుంటే కొత్తగా కేవలం చెత్త పైన ప్రతి ఇంటి నుంచి నెలకు 90/- రూపాయల, సంవత్సరానికి 1080/- మరియు షాపులు నుండి నెలకు 120/- పైన వసూలు చేయడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పెంచిన ఆస్తి పన్ను, చెత్త పన్ను ఆదేశాలు ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం తప్పదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అలివేలు రాజశేఖర్, మల్లి ధనుంజయ సనత్, మోహన్, ఉప్పు సాయి, చెన్నపట్నం కోటి, పొలిపాటి గోపి, కొమ్మాజీ సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గం లో ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల మంజూరు అంశంపై విచారణ చేపట్టాలి : గుంటుపల్లి తులసి కుమారి



గుంటూరు ( జనస్వరం ) : ఇప్పటికే బాపట్ల నియోజకవర్గంలో పేదలకు పంపిణీ చేసే ఇళ్ల స్థలాలు విషయంలో అవకతవకలు జరిగాయని జనసేన పార్టీ తరఫున పలుమార్లు ప్రభుత్వ అధికారులను అడగడం జరిగింది అని గుంటుపల్లి తులసి కుమారి గారు అన్నారు. అర్హులైన వారిని అనర్హులైన వారి లిస్టును పబ్లిక్ గా పెట్టవలసిందిగా కోరగా ఇంతవరకు ఎలాంటి లిస్టు ఇవ్వకపోవడం ఆశ్చర్యం అయితే నిన్న కర్లపాలెం లో జరిగిన సంఘటన చాలా బాధాకరం. మాకు అర్హత ఉన్నా గానీ ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ప్రజలు వీఆర్వో ఆఫీస్ ఎదురు బైటాయించడం చూస్తుంటే అవకతవకలు ఎంత మేర జరిగాయో అర్థమవుతుంది. మా జనసేన పార్టీ నాయకులు ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన స్థలాల దగ్గరికి వెళ్లి సందర్శించడం జరిగింది. ఆస్తిపరులకు సైతం రికమండేషన్తో ఇళ్ల స్థలాలు వచ్చినట్లుగా గుర్తించడం జరిగింది. ఉన్నతాధికారులు వెంటనే ఇచ్చిన స్థలాలన్నీ పున పరిశీలించి అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. కర్లపాలెం VRO గారు భాషను మార్చు కుంటే మంచిదని సూచించడం జరిగింది. తప్పు జరగకపోతే అంత కోపం ఎందుకు VRO గారు తను సస్పెండ్ అయితే విలేకరి అంతు చూస్తా అని, విలేకరిపై దాడి చేస్తానని, తనకు పలుకుబడి ఉందని అనటం తీవ్రంగా ఖండించడం జరిగింది. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గారు ఇళ్ల స్థలాలు మంజూరు విషయంలో జరిగిన అవకతవకలకు అధికార పార్టీ చోటా నాయకుల అండదండలు కూడా ఉన్నాయని వారి ఒత్తిడి వల్ల అనర్హులైన వాళ్లకి ఇవ్వాల్సి వస్తుందని కొంతమంది సచివాలయ సిబ్బంది చెప్పడం జరిగింది. కావున ఎమ్మెల్యే గారు ప్రత్యేక దృష్టి పెట్టి అవకతవకలు సరిచేసి అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది.

## వైసీపీ ప్రభుత్వం ఆలోచిస్తున్న ఇంటి పన్నును ఖండిస్తూ అధికారులకు వినతి పత్రాన్ని అందించిన పెందుర్తి జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : GVMC పరిధిలో ఇంటి పన్నును వైసీపీ ప్రభుత్వం భారీగా పెంచడం, ప్రజల నుంచి చెత్త రుసుము వసూలు చేయడాన్ని జనసేన పార్టీ నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ జీవీఎంసీ కార్యాలయం నందు జోనల్ కమిషనర్ నీ కలిసి వినతిపత్రం అందించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, కౌన్సిల్లో చర్చించకుండా చట్టానికి విరుద్ధంగా జీవో నెంబర్ 197, 198 తీసుకుని రావడం వలన GVMC పరిధిలోగల ప్రజలపై సుమారు 900 కోట్లు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పెద్ద మనసుతో ఈ GO వెనక్కి తీసుకోవాలని ప్రజల తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధు, పెన్ననిటి పార్వతి గారు, వబ్బిన శ్రీకాంత్ గారు, తన కాల్ శ్రీనివాస్, మోటూరు చైతన్య, జుత్తడ శీను, ప్రసాద్ రాజా, సాయి,ప్రసాద్, బుదిరెడ్డి రాజు, మెండ సతీష్ గారు, పాల్గొన్నారు.

## పేదరిక కుటుంబానికి రక్త దానంతో పాటు ఆర్థిక సహాయం చేసిన ఆమదాలవలస జనసైనికులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఆమదాలవలస వరద వారి క్వాటర్స్ కు చెందిన B.మల్లేశ్వరరావు గారికి ఇటీవలే ఒంటిలో రక్తం సరిపడక అనారోగ్యంతో హాస్పిటల్లో చేరగా ఈ విషయం తెలుసుకున్న వెంగళరావు కాలనీ జనసైనికులు, ఆమదాలవలస జనసేనా పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ గారు దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి సరిపడా నాలుగు రక్తం ప్యాకెట్స్ దానం చేయడంతో పాటు ఆర్థికంగా కుటుంబానికి సహాయం చేయడం జరిగింది. జనసైనికులు హాస్పిటల్ డాక్టర్స్ ను మల్లేశ్వరరావు గారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అతని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. శ్రీను, గణేష్, వెంకటేష్ రక్త దానం చేశారు. ధనుంజయ, గణేష్, వెంకటేష్, శ్రీను, వెంకీబాబు, సింహాచలం, బాలు, సాయి ఆర్థికపరంగా ఆదుకున్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసైనికుడు కుటుంబాన్ని పరామర్శించిన టెక్కలి జనసేన నాయకులు కణితి కిరణ్




శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మలి మండలం, భావనపాడులో టెక్కలి జనసేన ఇంఛార్జ్ కణితి కిరణ్ పర్యటించారు. ఇటీవల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన కార్యకర్త చీర్ల ఎర్రన్న, బయ్యి జోగులు గారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ తరుపున తమ పూర్తి సహకారాలు ఉంటాయని కిరణ్ గారు తెలిపారు. నియోజకవర్గములో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ ముందుంటుందని ఈ సందర్భంగా అని అన్నారు. జనసైనికులకు జనసేన పార్టీ అండగా ఎపుడూ ఉంటుందని కణితి కిరణ్ గారు అన్నారు. ఈ పర్యటనలో టెక్కలి నియోజకవర్గ నాయకులు పూర్ణచంద్ర, సాయి మహంతి, స్వాదీన్, మరియు భావనపాడు జనసేన నాయకులు రమేష్, బై సంతోష్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl